## పొగాకు బ్యారన్ రెన్యువల్ 12 నుండి ప్రారంభం

**మర్రిపాడు, ఆగస్ట్2, ప్రభాతవార్త:** 2022-23 పంట కాలానికి సంబంధించి పొగాకు బాయరన్ల రిజిస్ట్రేషన్ రెన్యువల్ ఈనెల 12వ తేదీ నుండి మొదలవుతుందని డిసిపల్లి పొగాకు బోర్డు వేలం కేంద్ర నిర్వహణాధికారి జి.రాజశేఖర్ తెలిపారు. పొగాకు బ్యారన్ల రిజిస్ట్రేషన్ రెన్యువల్ 12నుండి సెప్టెంబరు 27వ తేదీ వరకు సాధారణ రుసుముతోను, సెప్టెంబరు 28నుండి అక్టోబరు 12వ తేదీ వరకు 100రూపాయల అపరాధ రుసుముతోను, 13నుండి 24వ తేదీ వరకు 400రూపాయలు అపరాధ రుసుముతోను చేయబడుతుందని తెలిపారు. పొగాకు బ్యారన్ల రిజిస్ట్రేషన్‌కు అక్టోబరు 24చివరి తేదీ అన్నారు. 2022-23పంట కాలానికి గాను పొగాకు బోర్డు ఒక బ్యారన్‌కు 2.90హెక్టార్లు (7.25ఎకరాలు) విస్తీర్ణం , బ్యారన్‌కు 3650కిలోల పరిమాణం ను అనుమతిచ్చిందని తెలిపారు. 2022-23పంటకాలానికి గాను ఆంధ్రప్రదేశ్‌లో 142మిలియన్ల కిలోల పొగాకు ఉత్పత్తికి అనుమతించబడిందని 2022-23పంటకాలానికి గాను ఎరువుల కొరకు ఇండెంట్ ఇవ్వదలచిన వారు ఆగస్ట్ 5వ తేదీలోపు పొగాకు బోర్డులో ఇవ్వాలని , పొగాకు విత్తనాలు సిటిఆర్ఐ కందుకూరులో ఈనెల 12వ తేదీ వరకు సరఫరా చేస్తారని రాజశేఖర్ తెలిపారు.

## మెప్మా ప్రాజెక్టు కార్యాలయంలో ఆజాద్ కా అమృత్

**నెల్లూరుటౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త** ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా మంగళవారం నెల్లూరు మెప్మా ప్రాజెక్టు కార్యాలయంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ డి. రవీంద్ర మాట్లాడుతూ పింగళి వెంకయ్య జాతీయజెండాను మహాత్మగాంధీ ఆదేశాల మేరకు రూపొందించి ఇవ్వడం జరిగిందన్నారు. జాతీయ జెండాపై పుస్తకాన్ని సైతం రచించిన ఘనత పింళి వెంకయ్యకు దక్కుతుంతన్నారు. ఈసంధర్భంగా మెప్మా కార్యాలయం ఆవరణంలో పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రంగవల్లుల పోటీలను నిర్వహించి జాతీయతను చాటుకున్నారని తెలిపారు. ఈసందర్భంగా మెప్మా కార్యాలయం నుండి గాంధీబొమ్మ వరకు పొదుపు మహిళలతో జాతీయ నినాదాలు చేశారు. పొదుపు మహిళలు మానవహారంగా నిలబడి హర్ గర్‌కా తిరంగ్ కార్యక్రమం ప్రతిఇంట జాతీయ జెండా ఎగరాలని సూచించారు. ఈకార్యక్రమంలో మెప్మా ఐవి అంకయ్య బిఎల్.సురేంద్ర, ఎల్‌హెచ్ సుధాకర్, ఏవో వరప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, సిఎంఎం కాంతయ్య, పట్టణ సమైక్య అధ్యక్షులు ఎల్.భవాని, జ్యోతి, హరిత, శాంతి, మాధవి పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంపై పోరాటాలు సాగిస్తాం



**నెల్లూరు ఆగస్టు 2 ప్రభాతవార్త-హరనాథపురం** రాష్ట్రంలో అమలవుతున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు సాగిస్తామని, ఇందులో భాగంగా మంగళవారం భారతీయ జనతా యువమోర్చా ఆద వ్ర్యంలో తిరుపతి నుండి బయలుదేరుతున్న యువ సంఘర్షణ ర్యాలి గురువారం ఉదయం నెల్లూరు నగరానికి విచ్చేయనున్న సందర్భంగా కార్యకర్తలు వేలాదిగా పాల్గొని జయప్రదం చెయ్యాలని భారతీయ జనతాపార్టీ నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం స్ధానిక ఆపార్టీ ప్రధాన కార్యాలయంలో యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగరాల సురేష్, జిల్లా అధ్యక్షుడు యశ్వంత్ సింగ్, నమామి గంగే రాష్ట్ర ప్రముఖ్ మిడతల రమేష్ తదితరులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక పాలనకు నిరసనగా నేడు బైక్ ర్యాలీని చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని మూడు ప్రధాన నగరాలనుండి ఈ ర్యాలి బయలుదేరుతుందని, తిరుపతి జోన్ పరిధిలో మంగళవారం ప్రారంబమయ్యే ర్యాలీ ఈనెల 4న ఉదయం 11గంటలకు నెల్లూరు నగరంలోని అయ్యప్పగుడి సెంటర్‌కు చేరుకుంటుందన్నారు. ఈర్యాలీలో నెల్లూరు నుండి పార్టీ జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్ యాదవ్ పాల్గొని ప్రసంగిస్తారన్నారు. అలాగే కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్రనాయకులు పి.సురేంద్రరెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, నెల్లూరు జిల్లా పార్టీ ఇంచార్జ్ సూర్యనారాయణ తదితరలు పాల్గొంటారని తెలిపారు. జగనో మ్మహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజలకిచ్చిన ఏఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. అమ్మవొడి కొందరికే పరిమితం చేశారని మండిపడ్డారు. ఇంజనీరింగ్ విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్‌ను సకాలంలో అందించకపోవడంతో ఆయా విద్యార్థులు అనేక యిబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఇసుక మాఫియా గుట్టలుగుట్టలుగా ఇసుకను నిల్వచేసుకుని అమ్ముకుంటూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, మధ్యనిషేదాన్ని అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి వేలంపాటలు నిర్వహించి కోట్ల రూపాయలు దోచుకుంటున్నారన్నారు. అధికారులు పోలీసులు సామాన్యులను యిబ్బందులకు గురిచేస్తున్నారని, ఇటీవల మర్రిపాడులో ఓ దివా ్యంగుడి వేదింపులే యిందుకు నిదర్శనమన్నారు. వెంటనే మర్రిపాడు ఎస్ఐపై సస్పెండ్ చెయ్యడం కాకుండా అతనిని ఉద్యోగం నుండి పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. అధికారపార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అదికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని, వారిని పార్టీనుండి సస్పెండ్ చెయ్యాలన్నారు. మిడతల రమేష్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టకముందు నేనున్నాను నేవిన్నానంటూ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండకున్నాడన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను, ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేస్తానన్న హామీని ఇప్పటివరకు నెరవేర్చలేదని, ఉపాద్యాయ పోస్టులను పూర్తి స్ధాయిలో బర్తీ చెయ్యకుండా పాఠశాలలను విలీనం చెయ్యడం శోచనీయమన్నారు. అలాగే జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించకుండా జగన్ నాటకాలాడుతున్నారని మండిపడ్డారు. యువమోర్చా ఆద్వర్యంలో నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చెయ్యాలని ఆయన కోరారు. యశ్వంత్‌సింగ్ మాట్లాడుతూ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రమోహన్ పిలుపుమేరకు తిరుపతి నగరంలో మంగళవారం ప్రారంబమయ్యే బైక్‌ర్యాలీ గురువారం నెల్లూరు నగరానికి చేరుకుంటుందన్నారు. ఉదయం 11గంటలకు స్ధానిక అయ్యప్పగుడి సెంటర్ వద్ద బైక్‌ర్యాలీకి స్వాగత కార్యక్రమం ఉంటుందని, పార్టీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ పాల్గొని ర్యాలీని తిరిగి ప్రారంబిస్తారన్నారు. అనంతరం జిల్లాలోని ఆత్మకూరు, వింజమూరు, కావలి మీదుగా కందుకూరు నియోజకవర్గం మీదుగా తెట్టు వరకు ర్యాలీ కొనసాగుంతుందన్నారు. వైసిపి అరాచకాలను ఎండగడుతూ జరిగే ఈ ర్యాలీలో కార్యకర్తలు నాయకులు పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు శీపా వంశీదర్‌రెడ్డి, కుడుముల గిరికుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా గరుడ పంచమి పూజలు



**నెల్లూరురూరల్, ఆగష్టు2 ప్రభాతవార్త** నెల్లూరురూరల్ మండలం నరసింహకొండపై వేంచేసి ఉన్న ఆదిలక్ష్మీదేవి సమేత శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వేడుకగా నిర్వహిస్తోన్న శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయ ప్రధానార్చకులు భాస్కరా చార్యులు ఆధ్వర్యంలో గరుడ పంచమి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గరుడాళ్వార్‌వారికి పంచామృత అభిషేకం తదితర కార్యక్రమాలు జరిగాయి. ఆలయ చైర్మెన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ముఖ్యకార్యనిర్వహణాధికారి గిరిక్రిష్ణ తదితర ధర్మకర్తలు ఏర్పాట్లను సమీక్షించారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై తీర్ధప్రసాదాలు స్వీకరించి తరించారు.

## నేటి నుంచి 223 సచివాలయంలో ఈ శ్రామ్ నమోదు

**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 02, ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని భక్తవత్సలనగర్, కెఎన్‌ఆర్ ఉన్నత పాఠశాల వెనుక ప్రాంతంకు సంబంధించి 22/3 సచివాలయంలో నమోదుకు సంబంధించి ఈశ్రామ్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఆగస్టు 3, 4 తేదీలలో నిర్వహించనున్నట్లు సచివాలయం వెల్ఫేర్ మల్లికార్జున మంగళవారం తెలియజేశారు. ఈ డ్రైవ్ ద్వారా అసంఘటిత రంగాల్లో పని చేసే శ్రామికులకు ఉచిత బీమా నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని వార్డులోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సచివాలయం సిబ్బంది కోరారు.




## గొలగమూడి ఆరాధన ఉత్సవాలపై సమీక్ష

**వెంకటాచలం ఆగస్టు 2 ప్రభాతవార్త** వెంకటాచలం మండలంలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన భగవాన్ వెంకయ్య స్వామి ఆరాదాన ఉత్సవాలుపై అశ్రమ సమావేశములో ఆర్డీవో కోండయ్య, ఈవో బాలసుబ్రహ్మణ్యం, అదికారులతో కలిసి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఆరాదాన ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుస్తు చర్యలు చేపట్టాలన్నారు. భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశము ఉండటంతో ఏర్పాట్లు చేయలన్నారు. మంచినీరు. క్యూలైను, వసతి గృహాలు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడలన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయలన్నారు. భక్తులు రాకపోకలకు ఆర్టీసి సిబ్బంది ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. తహశీల్దార్ ప్రసాద్, ఎంపీడివో సుస్మితరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# కందుకూరులో రూ 7 కోట్లతో అభివృద్ధి పనులు



**కందుకూరు, ఆగస్టు2, ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలో యన్నడూలేని విధంగా మంగళవారం పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరిగాయి. నెల్లూరు జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు ముఖ్యఅతిధిగా హాజరై ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. స్ధానిక శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి చొరవతో నిధులు విడుదలై ప్రజలకు అందుబాటులోకి అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. శంకుస్ధాపనలు, ప్రారంభోత్సవాలు జరిగాయి. తొలుత స్ధానిక కోటారెడ్డినగర్‌లో డాక్టర్ వైయస్సార్ అర్బన్ హెల్త్‌సెంటర్‌ను కలెక్టర్ చక్రధర్‌బాబు చేతులమీదుగా ప్రారంభించారు. డిఎంహెచ్‌వో పెంచలయ్య, స్ధానిక ఏరియా వైద్యులు, తహశీల్దార్, మున్సిపల్ కమీషనర్ హాజరవ్వడం జరిగింది. 80లక్షల వ్యయంతో విప్పగుంట రోడ్డులోని చేపల మార్కెట్ సమీపంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయాన్ని కలెక్టర్ సమక్షంలో శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి ప్రారంభించారు. పామూరు రోడ్డులోని ఎన్‌టిఆర్ సర్కిల్‌లో 1కోటి 20 లక్షల వ్యయంతో గుడ్‌విల్ ఆక్షన్ పద్ధతిలో నూతనంగా నిర్మించనున్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. 3వ వార్డులోని కృష్ణసాయినగర్‌లో 32లక్షల రూపాయలతో నిర్మించిన డ్రైన్లు, రోడ్లను ప్రారంభి ంచారు. స్ధానిక మార్కెట్ కమిటీ ప్రాంగణంలో 3కోట్ల89లక్షల వ్యయంతో ఓవర్ హెడ్ ట్యాంక్ నీటిసరఫరా, పంపి ంగ్ లైన్లను కలెక్టర్ చక్రధర్‌బాబు, ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. దీనివల్ల పట్టణంలో ఇప్పటివరకు మంచినీరు అందని వెంకటాద్రిపాలెంతోపాటు పలు ప్రాంతాలకు రామతీర్ధ జలాశయం నీళ్ల పంపిణీ చేస్తారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో త్వరలో 25కోట్ల రూపాయలతో అభివృద్ధి ప్రారంభించి పూర్తిచేస్తామని చెప్పారు. రెండు నెలల్లోగా ఈ పనులు పూర్తిఅయ్యే ్య విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. అమృతసర్ కార్యక్రమంలో భాగంగా నీటి యద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లాలో పలుచోట్ల రెండుకారు పంటకు నీరు ఇచ్చే విధంగా రైతులకు మేలు చేస్తున్నట్లు చెప్పారు. విద్యా, వైద్యం, వ్యవసాయం ప్రభుత్వ లక్ష్యమన్నారు. శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ఏడు ప్రాంతాలలోని ఐదు వార్డులకు నేటినుంచి రామతీర్థం నీరు అందిస్తున్నట్లు వివరించారు. కొత్తగా జనార్ధన్‌స్వామి కాలనీలో మరొక అర్బన్ హెల్త్‌సెంటర్‌ను నిర్మిస్తున్నట్లు వివరించారు. రామాయపట్నం పోర్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలియజేశారు. త్వరలో మంజూరైన కొత్త బైపాస్ రోడ్డు పనులను ప్రారంభి స్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌వో పెంచలయ్య, ఆర్డీవో సుబ్బారెడ్డి, తహశీల్దార్ సీతారామయ్య, మున్సిపల్ కమీషనర్ మనోహర్, స్ధానిక వైసీపి నాయకులు పెద్దఎత్తున హాజరైయ్యారు.

# అత్యంత వైభవంగా రొట్టెలపండుగ జరగాలి



**నెల్లూరుటౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త** మత సామ రస్యానికి ప్రతీకగా నెల్లూరు బారాషహీద్ దర్గాలో ప్రతీ ఏడాది జరిగే రొట్టెల పండుగను అత్యంత వైభవంగా జరిగేందుకు పోలీసు, మున్సిపల్, రెవెన్యూశాఖలతో పాటు ప్రజల సహకారం ఉండాలని నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కోరారు. ఆగస్టు 9వ తేది నుంచి 11వ తేది వరకు జరిగే రొట్టెల పండగ ఏర్పాట్లపై వైయస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. బారాషాహీద్ దర్గా ఆవరణంలో జరిగిన రొట్టెల పండుగ-202ను కరోనా కారణంగా రెండు సంవత్సరాలుగా దర్గాకే పరిమితం చేయడం జరిగిందన్నారు. కరోనా తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఈఏడాది పండుగను ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. రొట్టెల పండుగలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. దర్గా ప్రాంగణంలో అత్యంత సుందరంగా ఈద్గా నిర్మించడంపై ముస్లిం మతపెద్దలు ఎమ్మెల్యే కోటంరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మతపెద్ద అబూబకర్ మాట్లాడుతూ రొటె ్టలపండుగకు వచ్చే భక్తులు నమాజు సమయంలో మసీదుకు వెళ్లాలంటే కొంత హడావిడి ఉంటుందని తాత్కాలికంగా ప్రార్ధనలు జరుపుకునేందుకు ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో స్ధానిక కార్పొరేటర్ వాసంతి, దర్గా కమిటీ సభ్యులు, మత పెద్దలు పాల్గొన్నారు.

# శ్రీసీతా రామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి గ్రామోత్సవం





**వింజమూరు, ఆగస్ట్ 2, ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని జిబికెఆర్ ఎస్టీ కాలనీలో శ్రీసీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్రస్వామి విగ్రహ ప్రతిష ్ఠ మహోత్సవం మంగళవారం నిర్వహించారు. ఉదయాన్నే మహాగణపతి పూజ , పుణ్యాహవచనం, యంత్ర విగ్రహ కలశాల అభిషేకాలు, హరిహరదేవతల హోమాలు , పూజాహారతి , స్వామివారికి జలాభిషేకం , తీర్థప్రసాద వినియోగం , సాయంత్రం హోమాలు ధన్యాద్రి , శయనాది, ఫలనాది, పుష్పాది వాసముల పూజ నిర్వహించారు. అనంతరం స్వామివారి ప్రతిష్ఠ విగ్రహాలతో కాలనీ నుండి బంగ్లాసెంటర్, బస్టాండ్ సెంటర్, పంచాయతీ బస్టాండ్, యర్రబల్లిపాళెం మీదుగా గ్రామానికి చేరుకుంది. గ్రామోత్సవం సందర్భంగా బ్యాండ్ మేళం , కోలాటంతో భక్తులను అలరించాయి. స్వామివారికి నైవేద్యం సమర్పించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. హిందూ దేవాలయాల పరిరక్షణ సభ్యులు మేకపాటి మాల్యాద్రినాయుడు , మద్దూరు రాజగోపాల్‌రెడ్డి, వీరదిమ్మె కొండారెడ్డి, కార్యనిర్వాహకులు నూతలపాటి జయలక్ష్మి , చౌటూరు పార్వతి, యాకశిరి భవాని , అల్లూరు వాణి, అమరగిరి భారతి, అల్లూరు మహేశ్వరి , నందూరు ఆదిలక్ష్మి , కుంభా ఆదిలక్ష్మి, కాంతమ్మ, పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో మంగళగౌరి వ్రతాలు



**కావలి, ఆగస్టు 2 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసి వున్న శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణమాస మొదటి మంగళవారాన్ని పురస్కరించుకొని మంగళగౌరి వ్రతాలు ఘనంగా జరిగాయి. వాసవీ క్లబ్ వనితా లెజండ్స్ కావలి అధ్యక్షురాలు అనుమాలశెట్టి కామాక్షి ఆధ్వర్యంలో వనితా లెజండ్స్ మహిళలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అమ్మవారికి మంగళగౌరి వ్రతాల్ని ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు అనుమాలశెట్టి కామాక్షి మాట్లాడారు. వాసవీ క్లబ్ వనితా లెజండ్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలతో పాటు కన్యకా పరమేశ్వరి అమ్మవారికి విశేష పూజలు నిర్వహిస్తూ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. డాక్టర్స్ డే పురస్కరించుకొని డాక్టర్లను సన్మానించడం జరిగిందన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు దాహార్తి తీర్చే కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభను చాటిచెబుతున్న వారిని కూడా గుర్తించి సత్కరించి ప్రోత్సహిస్తున్నామన్నారు. అమ్మవారి ఆలయంలో మంగళవారం జరిగిన మంగళగౌరి వ్రతాలలో అధ్యక్షురాలు అనుమాలశెట్టి కామాక్షితో పాటు ఉపాధ్యక్షులు పెండ్యాల జాలకుమారి, దుగ్గిశెట్టి హేమలత, బి.లక్ష్మి, జాయింట్ కార్యదర్శి మట్టా పార్వతి, అమరా కామాక్షి, నేరెళ్ళ రమాదేవి, కోశాధికారి వి.స్వర్ణ, చైతన్య, నివాస లక్ష్మి, నేరెళ్ల సుధారాణి, పి.సులోచన, సువర్ణ, మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# అజాదీకా అమృత్ మహోచ్ఛవ్‌ను ప్రారంభించిన కలెక్టర్



**కందుకూరు, ఆగస్టు2, ప్రభాతవార్త** కందుకూరు ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆజాదీకా అమృత్ మహోచ్ఛవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్ధానిక డివిజన్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమర యోధులు, జాతీయ జెండా రూపుకల్పి శ్రీ పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అలాగే బల్లారి రాఘవయ్య చిత్రపటానికి కూడా పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. డివిజన్‌స్ధాయి సమీక్ష సమావేశానికి ముందు జాదీకా అమృత్ మహోచ్ఛవ్ కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతిప్రజ్వలన చేసి పెద్దలకు నివాళ్ళు అర్పించడం జరిగింది. తదనంతరం డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. కందుకూరు డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. గృహనిర్మాణ కార్యక్రమంపై అధికారులతో మాట్లాడి త్వరతిగతిన పురోగతి సాధించాలని ఆదేశించారు. ఓటిఎస్‌పై స్వల్పంగా నమోదవుతోందని, ఈ నెల 15లోగా పూర్తిస్థాయిలో ఓటిఎస్‌ను తహశీల్దార్, ఎంపిడివోలు చేయించాలని కోరారు. త్వరలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తారని చెప్పారు. క్షేత్రస్థాయిలో అధికారులు మెలుకువగా వ్యవహరించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆగస్టు 15వరకు జాతీ య జెండా ప్రతిఇంటిపై ఎగురవేసే విధంగా అధికారులు ప్రచారం చేయాలని అన్ని చోట్లా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పింగళి వెంకయ్య ఆంధ్రుడు కావడం గర్వకారణం



**కావలి రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** అఖండ భారతావని సగర్వంగా ఆవిష్కరించుకున్న మువ్వెన్నెల జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య మన ఆంధ్రుడు కావడం గర్వకారణమని కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు తెలిపారు. హ్యాపీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ వైద్యశాలలో జాతీయ పతాక రూపశిల్పి స్వర్గీయ పింగళి వెంకయ్య 146వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు మాట్లాడారు. ఆజాదికా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పింగళి వెంకయ్య కుటుంబ సభ్యులను ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం ఘనంగా సత్కరించడం చాలా సంతోషంగా వుందన్నారు. బహుభాషా కోవిదులు, శాస్త్రవేత్త, గాంధేయవాది, అఖండ భారతా వని గర్వించదగిన మహోన్నత వ్యక్తి వెంకయ్య అన్నారు. ఆయన 1876 సంవత్సరం ఆగస్టు 2వ తేదిన కృష్ణాజిల్లా జిల్లా మచిలీపట్నం భట్లపెనుమర్రి గ్రామంలో జన్మించారర్నారు. 1963 సంవత్సరం జులై 4వ తేది స్వర్గస్తులైనారన్నారు. 19 సంవత్సరాలకే బ్రిటీష్ సైన్యంలో చేరారన్నారు. కొంతకాలం మచిలీపట్నంలోని ఆంధ్ర జాతీయ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేశారన్నారు. భారతావనికి మువ్వెన్నెల జెండాను రూపకల్పన చేయడం జరిగిందన్నారు. పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా వుందని కేంద్ర ప్రభుత్వం పరిశీలన చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ గౌరవాధ్యక్షులు ఎస్.కె.ఖాదర్‌బాషా, అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా, గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ సుధీర్‌కుమార్, దంత వైద్య నిపుణులు డాక్టర్ వినయ్ వినోద్‌బాబు, వాయిస్ ఆఫ్ ముస్లిం అధ్యక్షులు మొగల్ సలీంబేగ్, ప్రసాదరావు, ప్రభయ్య, డి.విజయ్, హాజరత్తయ్య, సోమిశెట్టి బ్రహ్మయ్య, ప్రకాష్‌రావు, వైద్యశాల పిఆర్వో ఆనంద్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గౌరవరంలో ఘనంగా పింగళి వెంకయ్య జయంతి



**కావలి రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామ సచివాలయంలో మంగళవారం జాతీయ పతాక రూపశిల్పి స్వర్గీయ పింగళి వెంకయ్య 146వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పింగళి వెంకయ్య, భళ్ళారి రాఘవ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పాల్గొన్న సర్పంచ్ దేవరపల్లి రాధిక, వైసిపి నాయకులు చింతంరెడ్డి బాబుల్‌రెడ్డిలు నూతనంగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పింగళి వెంకయ్య అఖండ భారతావని సగర్వంగా ఆవిష్కరించుకునేందుకు మువ్వెన్నెల జెండాను రూపొందించడం గర్వంగా వుందన్నారు. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆయన జయంతిని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులను సత్కరించడం చాలా సంతోషంగా వుందన్నారు. గౌరవరం గ్రామంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో నూతనంగా పెన్షన్లు మంజూరు చేయించి వారికి అందజేయడం ఎంతో సంతోషంగా వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవరం పంచాయతీ కార్యదర్శి రవిచంద్రకుమార్, ఉపసర్పంచ్, ఎంపిటిసి, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీలు, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ 300 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు దర్జాగా కబ్జా



**కావలి, ఆగస్టు 2 ప్రభాతవార్త:** కావలి మున్సిపాల్టీ పరిధిలో భూరాబందులు భూమిని మింగేస్తున్నారని, దర్జాగా సాగుతున్న భూకబ్జాలపై రెవెన్యూ అధికారులు, పాలకులు చోద్యం చూస్తున్నారని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు తెలిపారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కావలి ప్రాంతంలో ఆక్రమణల భూములను నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా దర్గాబాబు మాట్లాడారు. కావలి మున్సిపాల్టీ పరిధిలో దాదాపు 300 కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూముల్ని అక్రమార్కులు దర్గాగా కబ్జా చేస్తూ కాలరెగరేస్తూ కార్లలో తిరుగుతున్నారన్నారు. ప్రభుత్వ భూములకు భద్రత కరవైందన్నారు. చెరువులు, గుంతలు, కాలువలు, స్మశాన వాటికలు, అసైన్డ్ భూములను అధికారుల కనుసైగల్లో కబ్జాదారులు దోచుకుంటున్నారన్నారు. కావలి పట్టణంలోని మందాటి చెరువు, పెద్దచెరువు, పాపిరెడ్డి చెరువు, బుడమగుంట చెరువు, ముసునూరు చిన్నపెద్ద చెరువులు కబ్జాలకు గురవుతున్నాయన్నారు. వర్షాకాలంలో జలకళ సంతరించుకొని ప్రజల, పశువుల దాహార్తిని తీర్చే సహజ వనరులు ప్రస్తుతం కానరావడం లేదన్నారు. వాటి మనుగడే ప్రశ్నార్ధకంగా మారాయన్నారు. కావేరి, కస్తూరి, కుమ్మరి, కావలమ్మ, రామిరెడ్డి, కంచవరం, పుల్లారి అన్నంరాజువారి, మంగలి, చాకలి,జొన్నాయి, చింతల గుంతలు కనుమరుగయ్యే దశకు చేరిందన్నారు. అనపగుంట మురుగునీటి మయమైందన్నారు. పేదలకు సెంటు భూమి ఇవ్వాలంటే అధికారులు సవాలక్ష ప్రశ్నలు అడుగుతూ చెప్పులరిగేలా కార్యాలయాలు తిప్పుకుంటున్నారన్నారు. భూకబ్జాదారులు యథేచ్ఛగా, దర్జాగా మందాటి చెరువును కబ్జా చేస్తుంటే ఈ అధికారులు కళ్లప్పగించి చూడటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. పేదల సాగులో వున్న భూములలో అధికారులు ప్రభుత్వ భూములని బోర్డులు పెడతారన్నారు. అక్రమార్కులు కబ్జా చేస్తుంటే అడ్డుకోకుండా మౌనం పాటించడం అధికారులకు ఆనవాయితీగా మారిందని దుయ్యబట్టారు. ప్రభుత్వ భూములను, చెరువులను సంరక్షించాల్సిన అధికార యంత్రాంగం అవినీతి మత్తులో జోగుతుందన్నారు. రెవెన్యూ అధికారుల అసమర్ధత, నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ భూములు, కాలువలు, చెరువులు కబ్జా కోరల్లో చిక్కుకున్నాయన్నారు. అధికారుల అండ, పాలకుల దండ వుంటే ప్రభుత్వ భూములు దర్జాగా కబ్జా చేసి చదును చేసి వెంచర్ వేసి ప్లాట్లు విక్రయిస్తున్నారన్నారు. రెవెన్యూ అధికారులు ఏ మాత్రం చిత్తశుద్ధి, అంకితభావం వుంటే కబ్జా కోరల నుంచి చెరువుల్ని, భూములను, కాలువలను రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు తలొగ్గి మౌనం పాటిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. ఆయన వెంట ఆరుమూడు సుబ్రమణ్యం, కోటేశ్వరరావు, ఏసు తదితరులు పాల్గొని మాట్లాడారు.

## మరోసారి జగన్ మాయలో పడొద్దు

**కందుకూరు, ఆగస్టు2, ప్రభాతవార్త:** జగన్ మోహన్‌రెడ్డికి ఒక్కసారి చాన్స్ ఇస్తే ఏమైందో ఇప్పటికే ప్రజలకు అర్థమైందని టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.మరోసారి ఆయన మాయలో పడవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.మంగళవారం సాయంత్రం కందుకూరు పట్టణంలోని మూడవ వార్డులో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అప్పులపాలై ప్రజలు అదోగతి పాలైయ్యారని ఇదంతా జగన్‌రెడ్డి మాయ అన్నారు.ఈ వైసీపి పాలనలో పెరిగిన చార్జీలు,ఇంటిపన్నులు,అక్రమ మద్యం వ్యాపారం,ఇసుక దందా మూలంగా సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు.ప్రజలను అన్ని రకాలుగా వంచించిన ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచి పోయాడని ఆయన యద్దావా చేశారు.మూడేళ్ల నుంచి గుర్తుకురాని రామాయపట్నం పోర్టు వైసీపికి ఇప్పుడు ఎందుకు గుర్తువచ్చిందో ప్రజలే గమనించాలని సూచించారు.టిడిపి హయాంలోనే అభివృద్ధి జరిగిందని చెప్పారు.ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారని నాగేశ్వరరావు విమర్శించారు.ఉప్పుచెరువు ప్రాంతంతో సిమెంట్ రోడ్లు,డ్రైన్లు అన్ని టిడిపి హయాంలో నిర్మించారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో దామ మల్లేశ్వర రావు,గోచిపాతల మోషే,చదలవాడ కొండయ్య,షేక్.రఫీ,ఎస్‌కె సలాం,కూనం నరేంద్ర,ముచ్చు శ్రీను,వేణు, నాగరాజు,శైలజ, ఆదెమ్మ,పద్మ, మహేంద్ర,ముసలయ్య,మున్నా తదితరులు పాల్గొన్నారు.కాగా అంతకు ముందు ఇంటూరి నాగేశ్వరరావు.మున్సిపాలిటీ పరిధిలోని గనిగుంటలో వడ్డివల్లి వంశస్తులు దేవర కొలుపులో భాగంగా అక్కడికి వెళ్లి పూజలు నిర్వహించారు.గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.చుట్టపక్కల గ్రామాల నుంచి భారీ సంఖ్యలో హాజరై పలువురు మొక్కులు తీర్చుకున్నారు.

## ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి



**కోవూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఏ ఉద్దేశంతో గ్రామ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టిందో దానిని నెరవేర్చేందుకు గ్రామ సచివాలయ ఉద్యోగులు ప్రజలు మరింత మెరుగైన సేవలు అందించాలని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామ పంచాయతీలో మంగళవారం గ్రామ సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటిస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

## ఐసీడీఎస్ గోదామును తనిఖీ చేసిన ఇన్‌చార్జి సీడీపీవో



**కోవూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** కోవూరులోని పడుగుపాడులో ఉన్న ఐసీడీఎస్‌కు సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న సరుకుల గోదామును మంగళవారం కోవూరు ఇన్‌చార్జి సీడీపీవో సౌజన్య ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె గోదాముల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న అటుకులు , కర్జూరం, బెల్లం, తదితర వస్తువులను నిశితంగా పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలతోనే అంగన్‌వాడీ కేంద్రాలకు సరుకులు పంపిణీ చేయాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి కేంద్రాల్లో మధ్యాహ్నం అందించే పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలన్నారు. గర్భవతులు, బాలింతల్లో రక్తహీనత నివారించేందుకే ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుందన్నారు. సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ విషయం పట్ల వారిలో అవగాహన పెంచి తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి పౌష్టికాహారం తినేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ పరిశీలనలో ఆమె వెంట సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి ఉన్నారు.

## నిర్మాణాలు వేగవంతం అయ్యేందుకు లబ్దిదారులు సహకరించాలి



**కోవూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** గృహ నిర్మాణాలు పూర్తిస్థాయిలో వేగవంతం అయ్యేందుకు లబ్దిదారులు సహకరించాలని గృహ నిర్మాణ శాఖ ఈఈ నాగరాజు అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ లేఅవుట్ చెర్లో గాంధీ సంఘం గిరిజన కాలనీ, జగనన్న కాలనీ ప్రాంతాల్లో నిర్మాణాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఈ మహత్తర అవకాశాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా ప్రారంభం కాని గృహాలను గుర్తించి వారు కూడా మరో వారం రోజుల్లో నిర్మాణాలు ప్రారంభించేలా లేఅవుట్ అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ పరిశీనలో ఆయన వెంట గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి డీఈ వెంకటేశ్వర్లురెడ్డి, ఏఈ అశోక్‌కుమార్ సింగ్‌లు ఉన్నారు.

## ముర్రుపాలల్లో బలవర్థకమైన పోషకాలు ఉన్నాయి



**కోవూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగిస్తే చిన్నారుల్లో రోగ నిర్ధారణ శక్తి మరింత మెరుగవుతుందని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్‌డీ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆశాలకు, ఆరోగ్య సిబ్బందికి తల్లిపాల విశిష్టతను సమగ్రంగా వివరించారు. తల్లిపాలల్లో మెరుగైన పోషకాలు ఉన్నాయని, తప్పనిసరిగా ఆ పాలను పుట్టిన వెంటనే బిడ్డకు అందించాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో అందింప బలవర్ధకమైన ఆహారాలను తపస్పనిసరిగా గర్భవతులు, బాలింతలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాజ్యలక్ష్మి, రాధికలు వివరించారు.

## తెలుగుజాతి గర్వించదగ్గ మహనీయులు పింగళి,బళ్లారి



**సంగం ఆగష్టు 2 ప్రభాతవార్త:** తెలుగుజాతి గర్వంచదగ్గ మహానీయులు పింగళి వెంకయ్య,బళ్లారి రాఘవయ్య అని ఎంపిడిఒ సుజాత కొనియాడారు. ఎంపిడిఒ కార్యాలయంలో అజాదికా అమృత్ మహోత్సవకార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సంద్భంగా ఎంపిడిఒ మాట్లాడుతు స్వతంత్ర సమరయోదులుగా,జాతీయ జెండా రూపకర్తగా పింగళి వెంకయ్య ప్రజల హృదయాలలో నిలిచిపోయారని కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ నాటకరంగాన్ని ఖండాంతరాలకు వ్యాపింపజేసి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెచ్చిన మహోన్నత వ్యక్తి బళ్లారి రాఘవ అని ఆమె కొనియాడారు.నేటి తరం అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఇఒపిఆర్‌డి అప్పాజి, నాయకులు కంఠాబత్తినరఘునాదరెడ్డి, సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి,బాల చంద్రారెడ్డి,సర్పంచ్ చందు,ఫణేంద్రరెడ్డి,పలువురు నాయకులు,అధికారులు పాల్గోన్నారు.పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.అలాగే వెంగారెడ్డిపాలెం గ్రామంలో కూడా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు.గురుకులపాఠశాలలో కూడా పెద్దఎత్తున నిర్వహించారు.

## ఘనంగా స్వాతంత్ర్య సమరయోధుల జయంతి వేడుకలు



**సైదాపురం, ఆగస్టు 02, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సైదాపురంలోని స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో తహసీల్దారు పి.కృష్ణ, ఏవో పురుషోత్తం శివకుమార్ ఆధ్వర్యంలో మండల పరిషత్ అధికారులు స్వాతంత్ర్య సమరయోధులు అయిన పింగళి వెంకయ్య, బళ్లారి రాఘవ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తహసీల్దారు కృష్ణ మాట్లాడుతూ దేశ ప్రజలు గర్వపడేలా జాతీయ పతాకాన్ని పింగళి వెంకయ్య రూపొందించారని తెలిపారు. అలాగే ప్రముఖ నాటక, సంఘసేవ కర్త అయిన బళ్లారి రాఘవ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డి శశింద్రాణి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రామసాగరంలో స్వాతంత్ర్య సమరయోధుల జయంతి సంబరాలు



**సైదాపురం, ఆగస్టు 02, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామసాగరం సచివాలయంలో గ్రామ సర్పంచు ముత్తుకూరు వెంకటరత్నమ్మ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు దేశప్రజలు గర్వపడేలా జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య, ప్రముఖ సంఘసేవకర్త అయిన బళ్లారి రాఘవ జయంతి వేడుకలు సచివాలయ సిబ్బంది మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చలపాటి నాగరాజు, డిడివో కామేశ్వరరావు, వీఆర్వో సుబ్బయ్య, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు పార్థసారథి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దిశా యాప్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలి



**సైదాపురం, ఆగస్టు 02, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దిశా యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని సైదాపురం ఎస్ఐ ఎం.ఉమాశంకర్ తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో మంగళవారం సచివాలయ మహిళా పోలీసులకు దిశా చట్టంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రభుత్వం దిశా యాప్ ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరు వారి మొబైల్ ఫోన్‌లో కచ్చితంగా దిశా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా దిశా చట్టం యొక్క ఆవశ్యకతను ప్రజలకు వివరించాలన్నారు. అలాగే గ్రామాల్లో మిస్సింగ్ కేసుల సమాచారం సేకరించాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే గుర్తించి పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల హక్కులకై కలెక్టరేట్ వద్ద ధర్నా

**కందుకూరు, ఆగస్టు2, ప్రభాతవార్త:** గ్రామీణ పేదల హక్కుల సాధనకై ఆగస్టు 4న నెల్లూరు కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపడుతున్నట్లు సీపిఎం నాయకులు జి.వెంకటేశ్వర్లు తెలిపారు.వ్యవసాయ కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ప్రజల హక్కుల కోసం నిరసన చేస్తున్నట్లు వివరించారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

**ఉలవపాడు, ఆగస్టు2, ప్రభాతవార్త:** ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అజాదీకా అమృత్ మహోచ్ఛవ్‌లో భాగంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.లక్ష్మీసుధారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పింగళి వెంకయ్య జీవిత విశేషాలను వివరించారు. ఎంతో ఆదర్శప్రాయమైన ఆయన జీవితం భారతీయులు గర్వింజదగ్గ మహనీయులన్నారు.జాతీయ జెండాను రూపొందించి దేశప్రజల ఔనత్యాన్ని చాటారన్నారు.ఈ కార్య క్రమంలో దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించారు.బిఎ ప్రధమ విద్యార్థి అఖిల్ రేవంత్‌కు మొదటి బహుమతివచ్చింది .ద్వితియ బహుమతి సందీప్,తృతియ బహుమతి బాలయోగికి లభించింది.ఈ కార్యక్రమంలో అద్యాపక,సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు హాజరైయ్యారు.అలాగే మండలకేంద్రమైన ఉలవపాడు గ్రంధాలయంలో జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి వేడుకలు నిర్వహించారు.గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావుమహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.

## గడపగడపకు ప్రభుత్వం నేడు

**కోవూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని చెర్లోపాలెం గ్రామంలో బుధవారం ఉదయం 8 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వంహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి హాజరవుతారని మండల పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పింగళికి ఎంపిడిఓ ఘననివాళి



**నెల్లూరురూరల్, జూలై4 ప్రభాతవార్త:** నెల్లూరురూరల్ ఎంపిడిఓ కార్యాలయంలో జాతీయ పతాక రూపకర్త, స్వాతంత్ర్య సమరయోధులు పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా మంగళవారం మండల పరిషత్ అధ్యక్షులు బూడిద విజయకుమార్, ఎంపిడిఓ వసుమతి ఘననివాళి అర్పించారు. సమాజానికి వెంకయ్య చేసిన సేవలను ఈసందర్భంగా కొనియాడారు. ఇఒపిఆర్‌డి జలజాక్షి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇరిగేషన్ స్థలాన్ని కాపాడండి

**నెల్లూరుటౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని సిపిఎం హైస్కూల్ సమీపంలో ఇరిగేషన్‌శాఖకు సబంధించిన స్థలాలు దురాక్రమణకు గురువతున్నాయని అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై తగు చర్యలు చేపాట్టాలని షేక్ సంధాని అలియాస్ మహబూబ్‌భాషా అధికారులను కోరారు.

## ఇంటిస్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**నెల్లూరుటౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** తమ జీవనాధారమైన 9అంకణాల ఇంటి నివేశస్థలాన్ని ఆక్రమించి వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని బాధితురాలు షేక్.పర్వీన్ కోరింది. 2007లో వైయస్‌ఆర్ నగర్‌లో హౌసింగ్‌లోన్ ద్వారా 9అంకణాలు మంజూరు చేయగా ఇంటినిర్మాణం కోసం బేస్‌మెంట్ వేయడం జరిగిందన్నారు.తన భర్త దస్తగిరి అనారోగ్యంతో బాధపడుతున్న నేపధ్యంలో ఇంటి నిర్మాణం నిలిపివేశానని ఇదే అదునుగా కొంతమంది తమ నివేశస్థలాన్ని అక్రమంచి నిర్మాణం చేపట్టారని అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితురాలు కోరింది.

## వృద్ధాశ్రమంలో పండ్లు రొట్టెలు పంపిణీ



**బుచ్చి ఆగష్టు 2 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామంలో ఆశ్రితా వృద్ధాశ్రమంలో క్రీమ్ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపకులు తడిసిన ఇ బ్రాయిల్ ఆద్వర్యంలో వృద్ధులకు రొట్టెలు, పండ్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వృద్ధులకు సేవ చేయడంలో ఎంతో ఆనందం ఉందని అన్నారు. సుమారు 16 సంవత్సరాల నుండి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి శేషాద్రి,వృద్ధులు పాల్గోన్నారు.

## పింగళి వెంకయ్య నేటి యువతకు ఆదర్శం



**బిట్రగుంట, ఆగస్టు 2 ప్రభాతవార్త** జాతీయ పతాకం రూపకర్త స్వర్గీయ పింగళి వెంకయ్య జీవితం నేటి యువతకు ఎంతో ఆదర్శప్రాయమని ఎంపిడివో నాసరరెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో స్వర్గీయ పింగళి వెంకయ్య, బళ్లారి రాఘవ జయంతులను పురస్కరించుకొని వారి చిత్రపటాలకు మంగళవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆజాదికా అమృత మహోత్సవం సందర్భంగా అటువంటి మహనీయుల్ని స్మరించుకొని వారి జీవితాలను ఆదర్శంగా మలుచుకోవాల్సిన అవసరం వుందన్నారు. మండలంలో హర్ ఘర్ తిరంగా ఉత్సవాలు ఈ నెల 1 నుంచి 15వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యాలయ సూపరింటెండెంట్ ఆర్.గోవిందరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించండి



**బిట్రగుంట, ఆగస్టు 2 ప్రభాతవార్త** ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేసేందుకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం కింద మరింత సేవలు అందించాలని కావలి డిప్యూటీ డియంఅండ్‌హెచ్‌వో డాక్టర్ అనిల్ పేర్కొన్నారు. కోవూరుపల్లి ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఏ విధంగా నిర్వహించాలో సిబ్బందికి వివరించారు. నెలలో రెండు సార్లు ప్రతి రోజు మధ్యాహ్నం వరకు వైద్య శిబిరాన్ని నిర్వహించి ప్రతి కుటుంబంలో వయోవృద్దులు, మానసిక రోగాలు, అంటువ్యాధులతో బాధపడే వాళ్ళ గృహాలను తప్పనిసరిగా సందర్శించాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న తల్లిపాల వారోత్సవాల గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ సీమాతబాసు, హెల్త్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలి

**నెల్లూరుటౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త** విజయవాడ-చెన్నై, విజయవాడ-తిరుపతి, గుంటూరు-తిరుపతి మార్గాల్లో ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని సౌత్‌సెంట్రల్ రైల్వే సభ్యులు డాక్టర్ స్వర్ణవెంకయ్య కోరారు విజయవాడ సీనియర్ డిసిఎమ్‌కు ఈమేరకు స్వర్ణవెంకయ్య విన్నవించారు. కరోనా కారణంగా నిలిచిపోయిన 14 ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని కోరారు. ప్రయాణికులు, రైతులు ప్యాసింజర్ రైళ్ల రాకపోకలు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. తిరుమల బ్రహోత్సవాలు, గుంటూరు గుడారాల పండుగ, భవానీ దీక్షలు, గుణదల మాత ఉత్సవాలు, నెల్లూరు రొట్టెల పండుగ-బారాషాహీద్ దర్గాకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు రాకపోకలు సాగిస్తారని రైల్వే అధికారులు స్పందించి విజయవాడ నుంచి ప్యాసింజర్ రైళ్లను పున: ప్రారంభించాలన్నారు. అదేవిధంగా నెల్లూరుటౌన్ బివి. నగర్, కరెంటు ఆఫీసు సెంటర్ నందు ఉన్న రైల్వే గేటుకు బాక్స్‌టైపు బ్రిడి జ యుద్ధప్రాతిపదికన వెంటనే నిధులు విడుదల చేసి టెండర్లు పిలవాలన్నారు. వికలాంగులు 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్‌లకు గతంలో మాదిరిగా రాయితీ కల్పించాల న్నా రు. ది వ్యాంగులకు రిజర్వేషన్ వర్తింప చేసి రాయితీని ఇవ్వాలన్నారు. వేదాయపాళి రైల్వేస్టేషన్ నందు మహిళలకు వెయిటింగ్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా విజయవాడ-గూడూరు-తడ మార్గంలో రోజు 1500మంది ఉద్యోగులు రాకపోకలు సాగిస్తుంటారని ఎక్స్‌ప్రెస్, పా ్యసింజర్ రైళ్లను పునరుద్దరించి ప్రజలకు సౌకర్యాలు మెరుగుపరచాలన్నారు.

## అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు



**వెంకటాచలం ఆగస్టు 2 ప్రభాతవార్త** ఎన్ని అక్రమ కేసులు నమోదు చేసిన బయపడేది లేదని వెంకటాచలం మండల భాజపా అద్యక్షులు కుంచె శ్రీనివాసులు యాదవ్ పేర్కొన్నారు. నిడిగుంటపాళెంలో విలేకర్ల సమా వేశము ఏర్పాటు చేసి మాట్లడారు. సింగారెడ్డి డ్రైన్ కాలువ అనుకోని ఉన్న, నా పట్టా పోలములో రోడ్డు పనులు విషయంపై హైకోర్టులో కేసు నడుస్తున్న పోలీసులు దౌర్జన్యంగా వైసిపి నాయకులను దగ్గర పెట్టుకోని రోడ్డు పనులు చేయించడం ఏమిటిన్ని పశ్నంచారు. కోర్టు స్టే ఆర్డర్ మంజూరు చేసిన అదికారులు పట్టించుకోకుండా నా మీద, నా కుమారుడుపై అక్రమ కేసులు నమోదు చేశారన్నారు. ఆ సమయంలో నేను, నా కుమారుడు లేక పోయిన పోలీసులు అక్రమ కేసు నమోదుపై హైకోర్టులో తేల్చుకుంటామన్నారు. పోలీసులు అదికార పార్టీ నాయకులకు తోత్తులుగా వ్యవహరిస్తున్నారు. నా పోలములో ఉన్న బోరు, మోటర్ విద్యుత్ పరికరాలను దౌర్జన్యంగా ఎత్తుకెళ్లారన్నారు. తన దగ్గర పూర్తి ఆదారాలు ఉన్నయాని సింగారెడ్డి డ్రైన్ రోడ్డు పనులు విషయంపై హైకోర్టులో తేల్చుకుంటామన్నారు. 100కి కాల్ చేయగా పోలీసులు బెదిరించి ఆదారాలు ఉన్నాయన్నారు. ఈకార్యక్రములో భాజపా జిల్లా కార్యదర్శి అల్లూరు ప్రసాద్‌నాయడు, పిల్లిపాకుల పెంచల య్య, అనసాపురం శ్రీనివాసులు గోత్తల నరేష్, సండిబోయిన శ్రీనివాసులు, దయాకర్, నరేంద్ర పాల్గోన్నారు.

## అక్రమ గ్రావెల్‌పై చర్యలు తీసుకోవాలి



**వెంకటాచలం ఆగస్టు 2 ప్రభాతవార్త** మండల పరిదిలోని ఈదగాలి, జొసఫ్‌పేట, రామదాసుకండ్రిగ, సర్వేపల్లి రిజ్వాయర్‌లో, కంటేపల్లిలో అక్రమంగా గ్రావెల్ దందా జరుగుతున్న రెవిన్యూ, పోలీసు, అదికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని మండల టిడిపి ఆద్వర్యంలో వెంకటాచలంలో టిడిపి కార్యలయం నుంచి ర్యాలీగా వెంకటాచలం తహశీల్దార్ కార్యలయానికి చేరుకోని నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటి తహశీల్దార్ సుభాషిణికి వినతీ పత్రం అందజేశారు. అనంతరం రాజా యాదవ్ మాట్లడుతూ రాత్రి పగలు తేడా లేకుండా మండలంలో విచ్చలవిడిగా గ్రావెల్ మాఫీయా చేలరేగిపోతుందన్నారు. రెవి న్యూ, పోలీసు, మైనింగ్, ఇరిగేషన్, అదికారులకు పిర్యాదు చేసిన పట్టించుకున్నదాఖలలు లేవున్నారు. అదికార పార్టీ నాయకులు అండదండలతో గ్రావెల్ మాఫీయాకు అడ్డుఅదుపు లేకుండా గ్రావెల్ తరలిస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కుపిర్యాదు చేస్తామన్నారు. మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఇసుక ట్రాక్టర్ స్వాదీనం

**లింగసముద్రం, ఆగస్టు2, ప్రభాతవార్త** మండలంలోని చీమలపెంట గ్రామం వద్ద మన్నేరు నుంచి ఇసుక తీసుకుని వెళ్తున్న ట్రాక్టర్‌ను లింగసముద్రంపోలీసులు పట్టుకున్నారు. గంగపాలెంకు చెందిన గొల్ల బాలచంద్ర మన్నేరు నుంచి అక్రమంగా ట్రాకర్ ద్వారా ఇసుకను రవాణా చేస్తున్నారు. విషయం తెలుసుకున్న లింగసముద్రం పోలీసులు అక్కడికి వెళ్లి ట్రాకర్‌తో పాటు బాల చంద్రన్‌ను పట్టుకున్నారు. కేసునమోదు చేశారు.

## పింగళివెంకయ్య, బళ్ళారి రాఘవయ్య జయంతి వేడుకలు



**అనంతసాగరం, ఆగస్ట్2, ప్రభాతవార్త:** భారత జాతీయ పతాక రూపకర్త స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య 146వ జయంతి , బళ్ళారి రాఘవయ్య జయంతి వేడుకలు మండలంలోని సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల అభివృద్ధి కార్యాలయంలో మండల అభివృద్ధి అధజకారి ఎ.మధుసూధన్‌రావు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది పింగళి వెంకటయ్య, బళ్ళారి రాథవయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడి పిలుపుమేరకు మహనీయుల జయంతి వేడుకలు జరుపుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. తెలుగుబిడ్డ పింగళి వెంకయ్య మూడు రంగులతో కూడిన జాతీయ పతాకాన్ని రూపొందించి దేశ ప్రజలందరూ గర్వపడేలా చేశారన్నారు. అలాగే బళ్ళారి రాఘవయ్య పూర్తిపేరు తాడిపత్రి రాఘవాచార్యులు అని ఆయన తెలిపారు .న్యాయవాదిగా , నాటక రంగ కళాకారుడిగా పేరు ప్రఖ్యాతులన్నాయన్నారు. ఆరోజుల్లో బళ్ళారి రాఘవ నాటక ప్రదర్శనను చూడడం ఒక అదు ్భతమైన అనుభూతి అని అప్పట్లో కళాప్రియు లు చెప్పుకునేవారన్నారు. ఆయనకు బ్రిటీష్ ప్రభుత్వం రావు బహద్దూర్ అనే బిరుదును ఇచ్చిందన్నారు. ఆజా దిక అమృత్ మహోత్సవంలో భాగంగా ఈ వేడుకలు జరిగాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్జీ పోలంరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, శశిధర్‌శర్మ, చంద్రమౌళిశర్మ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కోవూరుపల్లిలో తల్లిపాల వారోత్సవాలు



**బిట్రగుంట, ఆగస్టు 2 ప్రభాతవార్త** బోగోలు మండలం కోవూరుపల్లి ఎస్టీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుహాసిని మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను గురించి వివరించారు. తల్లి పాలు బిడ్డకు ఇస్తే వ్యాధి నిరోధక శక్తితో పాటు భవిష్యత్‌లో వ్యాధులు వచ్చినా కూడా తట్టుకునే శక్తి వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యదర్శి కె.మౌనిక, అంగన్‌వాడీ కార్యకర్త అనూష, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## అమ్మ పాలు బిడ్డకు ఎంత శ్రేష్టం



**జలదంకి, ఆగస్టు2, ప్రభాతవార్త:** బిడ్డకు అమ్మపాలకు మించిన ఔషదం లేదు, తల్లి పాలకు మించిన ఆహారం అంతకంటే లేదు అంతటి ప్రాముఖ్యత కలిగిన తల్లిపాల వారోత్సవాలను పకడ్బందీగా చేపట్టి తల్లులకు అవగాహన కల్పించాల్సిన గురుతర భాధ్యత అంగన్‌వాడీలపై వుందని ఐ.సి.డి.ఎస్ సూపర్‌వైజర్ కృపమ్మ పేర్కొన్నారు. మండలకేంద్రమైన జలదంకిలో మంగళవారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ప్రపంచ తల్లిపాల ఉత్సవాలలో భాగంగా ఆగస్టు1 నుంచి 7వరకు నిర్వహిస్తామన్నారు. ఈసందర్భంగా జలదంకి, గట్టుపల్లి సెక్టారుపరిధిలోని కేంద్రాల కార్యకర్తలు తరలివచ్చి స్తానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుంచి జండాచెట్టు వాధివరకు ర్యాలీ నిర్వహించారు. తల్లి పాలు బిడ్డకు సంజీవిని వంటివి తల్లులారా తెలుసుకోండి, గుర్తెరగండి వంటి నినాదాలు చేశారు. అనంతరం బి.సి అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్లకు దీని ఆవశ్యకత, చేపట్టవలసిన కార్యాచరణను గూర్చి ఆమె వివరించారు. సెక్టార్ల పరిదిలోని అంగన్‌వాడీలలో నిర్వహణ బాలింతలు, గర్బవతులకు అవగాహన కల్పించడం వంటి వాటిని గూర్చి వివరించారు. నిర్లక్ష్యానికి తావులేకుండా తగు విదంగా మసులుకోవాలని సూచించారు. కార్య క్రమంలో పలువురు తల్లులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి వక్కరికి ప్రభుత్వ ఫలాలు అందాలి



**జలదంకి, ఆగస్టు2, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి రాష్ట్రాభివృద్ధికి, పేదల సంక్షేమానికి అలుపెరగని కృషి సల్పుతున్నాడు, ఆయన ఆశయం ఒక్కటే కులాలు, మతాలు, పార్టీల కతీతంగాకతీతంగా అర్హులైన అందరికి సంక్షేమ ఫలాలు అందించాలన్నది దానిని దృష్టిలో వుంచుకొని గ్రామ వార్డు వాలం టీర్లు, సచివాలయ సిబ్బంది పనిచేసి మంచిపేరు తెస్తే తిరిగి2024లో కూడాతిరిగి మన జగనన్నే సి.ఎం కావాలని మండల వై.సి.పి కన్వీనర్ చేవూరి.జనార్ధనరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని కమ్మవారిపా ళెం, చా మాదల, సోమవరప్పాడు తదితర పంచాయతీలలో మంగళవారం మంజైరైన పెన్షన్లను పంపి ణీచేశారు. ఆసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి శాసనసభ్యుడు మేకపాటి. చంద్రశేఖరరెడ్డి చొరవతో గ్రామాలు అభివృద్ధి అంచనాలకు మించి జరుగుతుంది సంక్షేమంపై ఆయన ప్రత్యేక చూపు మరల్చి వున్నారు గ్రామాలలో ఎక్కడకూడా అలసత్వం వహించకుండా తగు విదంగా మసలుకోవల్సిన అవసరం వుందని అన్నారు. ముదుసలులు, వితంతువులు, వంటరి మహిళల విషయంలో సిఫార్సులు లేకుండా అర్హతే ప్రామాణికంగా వ్యవహరించాలన్నారు. కావున కమాన్ అంటూ పిలుపునిచ్చారు, అనంతరం అబ్దిదారులకు పించన్ నగదును అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచ్‌లు సతీష్, శీతారావమ్మ, సులోచనమ్మలతో పాటు వై.సి.పి నేతలు గంగినేని. సురేంద్ర, మక్కెన. కొండలరావు, హరీష్, మాల్యాద్రివంటేరు లక్ష్మీనరసారెడ్డి, అన్నారెడ్డి చంద్రారెడ్డి, ఎం.పి.డి.ఒ ఆదినారాయణ, ఎం.ఇ.ఒ శ్రీధర్. ఇ.ఒ.పి.ఆర్.డి రామకృష్ణారెడ్డి గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య 146వ జయంతి వేడుకలు



**కొడవలూరు ఆగష్టు 2 ప్రభాతవార్త :** జాతీయ జెండా రూపకర్త, నిస్వార్ధ సేవా పరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య 146 జయంతి వేడుకలను కొడవలూరు మండలంలోని గుండాలమ్మ పాలెం గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచి కోటంరెడ్డి దివ్యరెడ్డి మరియు గ్రామ కార్యదర్శి ఇంతియాజ్ బేగం అధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ దివ్యరెడ్డి మాట్లాడుతూ త్రివర్ణపతాక జక్కన్న పింగళి వెంకయ్య అన్నారు. స్వాతంత్ర్యసమరయోధుడు పింగళి వెంకయ్య, ఎందరో త్యాగఫలంమే మనకు స్వాతంత్ర్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఇంతియాజ్ బేగం, వార్డు సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి



**కోవూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితమే స్వతంత్ర భారతదేశమని, అటువంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, మహనీయుడు బల్లారి రాఘవల జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగమూర్తుల త్యాగఫలితమే మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలనే ఉద్దేశంతో 75సంవత్సరాలు స్వాతంత్ర్య సిద్ధించి పూర్తవుతున్న సందర్భంగా ప్రజల్లో దేశభక్తి, జాతీయ పతాకం పట్ల అవగాహన పెంపొందించడానికే ప్రభుత్వం ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసిం హు లురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ విజయమ్మ, కార్యాలయ పర్యవేక్షకులు చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నేతలు చిరంజీవి, అంజన్‌రావు, పి. సుధాకర్, ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## బుజబుజనెల్లూరులో భారీ ర్యాలీ




**నెల్లూరురూరల్, ఆగష్టు2 ప్రభాతవార్త** ఆజాదీకాఅమృత్ మహోత్సవంలో భాగంగా బుజబుజనెల్లూరులో హైస్కూల్ విద్యార్థులతో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. నెహ్రూ యువకేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎ మహేందర్‌రెడ్డి ఈసందర్భంగా మాట్లాడుతూ, భారత ఆత్మగౌరవానికి జాతీయ జెండా ప్రతీకగా నిలి చిందని కొనియాడారు. పియంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ అధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో రూడ్స్ సేవాసంస్థ చైర్మెన్ రసూల్, స్థానిక కార్పోరేటర్ బద్దెపూడిగిరి పాల్గొన్నారు.

## శీతల గిడ్డంగుల ద్వారా ఎంతమంది లబ్దిపొందారు?



**నెల్లూరురూరల్, ఆగష్టు2 ప్రభాతవార్త** శీతల గిడ్డంగుల ద్వారా ఎంతమంది లబ్దిపొందారని మంగళవారం నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకరరెడ్డి పార్లమెంటులో ప్రశ్నించారు. గిడ్డంగుల ఏర్పాటు లక్ష్యం ఎంతవరకు వచ్చిందని మరో ప్రశ్న వేశారు. అందుకు సంబంధిత మంత్రి ప్లహ్లాద్‌సింగ్‌పటేల్ సమాధా నమిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆరు గిడ్డంగులు మంజూరుకాగా నాలుగు గిడ్డంగులు పూర్తయ్యాయన్నారు. రెండు గిడ్డంగులు వివిద దశల్లో ఉన్నాయన్నారు. ఎపిలో 38,208మంది రైతులు గిడ్డంగుల ద్వారా లబ్దిపొందారన్నారు.

## ఆశా వర్కర్లతో సమీక్షా సమావేశం



సైదాపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త: మండల కేంద్రమైన సైదాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాపూరు ఐసిడియస్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా ఆశా వర్కర్లతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జనార్ధన్ మాట్లాడుతూ 1వ తేది నుంచి 8వ తేది వరకు తల్లి పాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి బిడ్డకు తల్లి పాలు శ్రేష్ఠకరమన్నారు. ఈ కార్యక్రమంలో వాసురావు, చాగణం సెక్టార్ సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ



**సైదాపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామసాగరం గ్రామ సచివాలయంలో కొత్తగా ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లను అర్హులైన లబ్దిదారులకు గ్రామ సర్పంచు ముత్తుకూరు వెంకటరత్నమ్మ మంగళవారం అందజేశారు. రామసాగరం పంచాయతీకి సంబంధించి కొత్తగా 17 పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడివో కామేశ్వరరావు, ఎంపీటీసీ నాగరాజు, వీఆర్వో సుబ్బయ్య, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు పార్ధసారథి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 13 మంది ఎంపిల వద్ద నుండి నిధులు తీసుకొని వచ్చాం



**బుచ్చి ఆగష్టు 2 ప్రభాతవార్త** కోవూరు నియోజకవర్గానికి 13 మంది ఎంపిల వద్ద నుండి నిధులు తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. రేబాల పంచాయితీ పరిధిలోని నెహ్రునగర్ కాలనీలో ఆర్‌ఒ ప్లాంట్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి 5 లక్షలు, మండల నిధులు 2 లక్షల రూపాయాలు మొత్తం 7 లక్షల రూపాయాలతో వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఎంపి అయిన తరువాత ఆయన కోవూరు నియోజకవర్గానికి కోటి 50 లక్షల రూపాయాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. నియోజకవర్గానికి నిధులు ఇచ్చిన ఎంపిలందరికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి 50 లక్షలు ఇచ్చారు. విజయసాయిరెడ్డి ముఖ్యమంత్రి సూచనలు మేరకు 15 లక్షలు ఇవ్వడం జరిగింది. ఈనిధులు దామరమడుగు పంచాయితీలో పల్లిపాళెంలో సిసిరోడ్లుకి పెట్టడం జరిగిందని చెప్పారు. కడప ఎంపి అవినాష్‌రెడ్డి 12 లక్షలు ఇవ్వడం జరిగింది. కట్టుబడిపాలెంలో 7 లక్షలు, పోతిరెడ్డిపాలెంలో 5లక్షలు పెట్టడం జరిగిందని చెప్పారు. మంచిలిపట్నం ఎంపి బాలశౌరి10 లక్షలు ఇచ్చారు. వూటుకూరులో సిసి రోడ్లుకి మంజూరు చేశాం. కాగులుపాడు నుండి పెనుబల్లికి 90 లక్షలు బిటిరోడ్డుకి మంజూరు చేయిం చాం. టెండర్లు కూడా పూర్తి అయ్యాయని తెలిపారు. కాగులుపాడు దగ్గర కోవూరు కాలువపైన 40 లక్షలు మంజూరు అయ్యాయి. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. ఎంపిలందరు మానాన్న నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మీద అభిమానంతో ఆయన చాలా సేవలు చేశారని నిదులు ఇచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు వెళుతున్నారని అన్నారు. ఆర్‌ఒ ప్లాంట్‌కోసం కృషి చేసిన నాగసుబ్బారెడ్డిని ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివా సులురెడ్డి, జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, ఎంపిడిఒ నరసింహరావు, ఆర్‌డబ్లూస్ డిఇ లీలాప్రకాష్, ఏఇ వినోద్‌కుమార్, నాగిరెడ్డి ద్వారకనాద్‌రెడ్డి, సర్పంచ్ లఘంతోటి భాగ్యలక్ష్మీ, ఎంపిటిసి సభ్యురాలు పోశింరెడ్డి రమణమ్మ, నాయకులు మాజీ సర్పంచ్ శ్రీనివాసు లురెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, డాక్టర్ అల్లాబక్ష ,నిరంజన్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సెక్రటర్ శ్యామ్, వాలింటర్లు, సచివాలయ సిబ్బంది పాల్గోన్నారు. ఎస్ఐ వీర ప్రతాప్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సంక్షేమానికి నిర్వచనం జగన్‌మోహన్‌రెడ్డి : సూరా



**బుచ్చి ఆగష్టు 2 ప్రభాతవార్త** సంక్షేమం, అభివృద్ధి అనే పధాలకు నిర్వచనం చెప్పిన ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిఅని వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి ప్రశంసించారు. రేబాల సచివాల యంలో నూతన పెన్షన్లు పంపీణి చేసిన అనంతరం ఆయన మాట్లాడుతు స్వాతంత్ర సమరయోధుడు భారతీ య జెండా రూపకర్త మన తెలుగువారు పింగళి వెంకయ్య జయంతిని జరుపుకోవడం గొప్పవిషయమని అ న్నారు. అలాగే బళ్లారి రాఘవ కూడా ప్రజల హృదయాలలో చిరస్దాయిగా నిలిచిపోయారని అన్నారు. ము ఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్దిలో అగ్రగామి చేస్తున్నారని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, ఎం పిడిఒ నరసింహరావు, సర్పంచ్ లఘంతోటి భాగ్యలక్ష్మీ, ఎంపిటిసి సభ్యురాలు పోశింరెడ్డి రమణమ్మ, నాయకులు మాజీ సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, లఘంతోటి మస్తానయ్య, డాక్టర్ అల్లాబక్ష ,నిరంజన్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సెక్రటర్ శ్యామ్, వాలింటర్లు, సచివాలయ సిబ్బంది పాల్గోన్నారు.

## వైభవంగా గ్రామ దేవత ఉత్సవాలు ప్రారంభం



**కోవూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న గ్రామ దేవత నాగవరపమ్మ మహా కుంభాభిషేక మహోత్సవాలు మంగళవారం ఆలయంలో రుత్వికుల పర్యవేక్షణలో హోమ జప కార్యక్రమాల మధ్య ఘనంగా ప్రరంభమయ్యాయి. ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహించేలా ఆలయ అభివృద్ధి నిర్వాహక కమిటీ అత్తిపల్లి వీరారెడ్డి కుటుంబ సభ్యులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ధ్వజ అవరోహణంతో ఈ ఉత్సవాలను ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు విశ్వనాధం సుబ్బరామయ్య, తదితరులు ఉన్నారు.

## జెడ్పీలో పింగళి, బళ్ళారి రాఘవ జయంతి వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్ ఆగష్టు 2 ప్రభాతవార్త** జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య, తెలుగు జాతి మణి హారం ప్రముఖ సినీనటుడు బళ్ళారి రాఘవలు చిరస్మరణీయ్యులని జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. మంగళవారం స్దానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో పింగళి, రాఘవల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి స్వాతం త్ర్యం సిద్ధిం చి 75 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం ఆనందంగా ఉందన్నారు. జాతీయ జెండా రూ పశిల్పి మన తెలుగువాడు కావడం గర్వకారణమన్నారు. తొలితరం తెలుగు కళామతల్లికి విశేషసేవలందించిన బళ్ళారి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ సిఈవో ఇ.వాణి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కరేడు పిహెచ్‌సి సెంటర్‌ను సందర్శించిన జిల్లా వైద్యాధికారి

**ఉలవపాడు రూరల్, ఆగస్టు2, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య కరేడు పిహెచ్ వైద్యశాలను సందర్శించారు. వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. ఆశా వర్కర్లతో సమీక్ష చేశారు. తల్లిపాల వారోత్సవాల ఆవస్యకత గురించి వివరించారు. వైద్య సిబ్బంది, సూపర్‌వైజర్లు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సీజనల్ వ్యాధుల గురించి ముందస్తుగాచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలంలో జ్వరాలు అధికమవుతాయని ఇప్పటినుంచే తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మందుల కొరత లేకుండా చూడాలని కోరారు. ఆయన వెంట వైద్యాధికారి కె.శ్రీనివాసులు, సిబ్బంది, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు ఉన్నారు.

## డిపివో కార్యాలయంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్



**నెల్లూరు కలెక్టరేట్ ఆగస్టు 2 ప్రభాతవార్త** ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పంచాయితీ కార్యాలయంలో జాతీయ జెండా రూపకర్త దివంగత పింగళి వెంకయ్య, ప్రముఖ సినీనటుడు దివంగత బళ్ళారి రాఘవల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిపివో ఎం ధనలక్ష్మీ పింగళి వెంకయ్య, రాఘవల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులరి ్పంచారు. ఈసందర్భంగా స్వాత ంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఆమె ఆకాంక్షించారు. ఈకార ్యక్రమంలో కార్యాలయ సిబ్బంది జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ తమ దేశభక్తిని చాటుకున్నారు.

## పింగళి, బళ్ళారి సేవలు ఆదర్శనీయం



**నెల్లూరు కలెక్టరేట్ ఆగస్టు 2 ప్రభాతవార్త** జాతీయ జెండా రూపకర్త దివంగత పింగళి వెంకయ్య, తొలితరం తెలుగు కళాకారుడు బళ్ళారి రాఘవల సేవలు ఆదర్శనీయమని నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ పేర్కొన్నారు. మంగళవారం స్దానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జరిగిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో ఆమె పాల్గొని పింగళి వెంకయ్య, బళ్ళారి రాఘవల జయంతిని ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటక రంగ అభివృద్ధికి బళ్ళారి చేసి కృషిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎంతోమంది స్వాతం త్ర్య సమరయోధుల త్యాగ ఫలమే నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని, పింగళి వెంకయ్య వంటి గొప్ప వ్యక్తి మన తెలుగువారు కావడం గరి ్వంచదగ్గ విషయమన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని యువత సన్మార్గంలో నడుకోవాల్సిన అవసరముందన్నారు. అనంతరం ఏపి జగం వెల్ఫేర్, డెవెలెప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ప్రసన్న, జిల్లా పరిషత్ సిఈవో ఇ.వాణి, డిపివో ధనలక్ష్మి, ముస్లిం సంచార జాతుల వెల్ఫేర్ డెవెలెప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సయ్యద్ ఆసిఫా, బొందిలి వెల్ఫేర్ డెవెలెప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, ముదిరాజ్ వెల్ఫేర్ డెవెలెప్‌మెంట్ చైర్మన్ వెంకటనారాయణ, సమగ్రశిక్ష అభియాన్ కోఆర్డినేటర్ ఉషారాణి, ఇంచార్జ్ మున్సిపల్ కమీషనర్ చెన్నుడు తదితరులు ప్రముఖ స్వాత ంత్ర్య సమరయోధులు కెవి చలమయ్యను దుశ్శాలువాలతో ఘన ంగా సత్కరించారు.

## శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి



**వింజమూరు, ఆగస్ట్2, ప్రభాతవార్త:** శీతాకాలపు పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి వెంటనే చట్టబద్ధతకల్పించాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు పందిటి అంబేద్కర్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మల్లెల తిరుమలేశు ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గ స్థాయి నిరసన దీక్షలు మంగళవారం ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు పందిటి అంబేద్కర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజంయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని వర్గీకరణకు బిజెపి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని లేకుంటే బిజెపి ప్రభుత్వాన్ని అడుగడుగునా అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నాడు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తాము అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి 8సంవత్సరాలైనా వర్గీకరణ చేయకుండా మాదిగలను నమ్మించి మోసం చేశారన్నారు. అదేవిధంగా జులై 3న నిర్వహించిన బిజెపి విజయ సంకల్ప సభలో వర్గీకరణపై నిరసన తెలిపిన ఎమ్మార్పీఎస్ నేతలపై దాడి చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పి నాయకులు గొల్లపల్లి మోహన్‌రావ్, నందిపోగు వెంగళరావ్, అమ్మనబ్రోలు లాజర్, గొల్లపల్లి ప్రేమ్‌కుమార్, గంగపట్ల జ్ఞానకుమార్, గంగపట్ల రవీంద్ర , వెంకటేష్, వడ్లపల్లి కళ్యాణ్, సి.హెచ్.ధనరాజ్, గంగపట్ల చందు, మురళి, మద్దు వెంకటేష్, నాగిపోగు రాబర్ట్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ముర్రుపాలు బిడ్డకు వ్యాధినిరోధక ఔషదం



**వింజమూరు, ఆగస్ట్2, ప్రభాతవార్త:** తల్లి పుట్టిన బిడ్డకు మొదటిగా పట్టించే ముర్రుపాలు వ్యాధినిరోధక ఔషదంలాగా పనిచేస్తుందని చాకలికొండ ప్రభుత్వ వైద్యాధికారి మురళీధర్ పేర్కొన్నారు. మంగళవారం వింజమూరులోని పాత సిహెచ్‌సి భవనంలో నిర్వహించిన ఆశాడే కార్యక్రమంలో భాగంగా తల్లిపాలవారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టించేలా వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఆశవాలంటీర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయా ప్రాంతాల్లోని తల్లులకు వివరించాలన్నారు. పగలు, రాత్రి పుట్టిన బిడ్డ తల్లిదగ్గరే ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. రోజుకు 8నుండి12సార్లు బిడ్డకు పాలు ఇవ్వాలన్నారు. తల్లులు సాధ్యమైనంతవరకు డబ్బా పాలు పట్టించడం మానుకోవాలన్నారు. తల్లిపాలలో బిడ్డకు కావాల్సిన ప్రొటీన్స్ , మాంసకృత్తులు లభిస్తాయన్నారు. తల్లిపాలతో బిడ్డ ఆరోగ్యవంతంగా పెరుగుతుందన్నారు. పిహెచ్ఎన్ జయలక్ష్మి, హెచ్ఇ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు ఎస్.కె.షఫి, వెంకటేశ్వర్లు, ఝాన్సీ, అరుణజ్యోతి, సంపూర్ణ , హెల్త్ అసిస్టెంట్లు సి.హెచ్.చిన్నయ్య, సి.హె చ్.గురవయ్య, జి.మల్లిఖార్జునరావ్, ఆశవర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు పల్లాపు అరుణ, ఆశ, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు

## పింగళి వెంకయ్య జయంతి వేడుకలు



**వింజమూరు, ఆగస్ట్2, ప్రభాతవార్త:** వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జాతీయ జెండా రూపశిల్పి , స్వతంత్ర సమరయోధుడు పింగళి వెంకయ్య జయంతి వేడుకలను ఎంపిడిఒ వి.స్వరూపరాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మువ్వన్నెల జెండా రూపశిల్పి, గాంధేయవాది వెంకయ్య జీవితపయనం సమాజానికి ఆదర్శప్రాయమన్నారు. కృష్ణ జిల్లా పెనుమర్రు గ్రామంలో ఆగస్ట2 1878లో జన్మించిన స్వతంత్ర పిపాసి వెంకయ్య ఆఫ్రికా ,బోయర్ యుద్ధంలో పాల్గొని బందర్ జాతీయ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేసి, భూగర్భ శాస్త్ర పరిజ్ఞాన నిపుణుడిగా పట్టా తీసుకొని 1916లో భారతదేశానికి ఒక జాతీయపతాకమనే గ్రంథాన్ని రచించారని ఈ గ్రంథంలో 30రకాల పతాకాలను ప్రదర్శించారని ఆమె తెలిపారు. 1921లో బెజవాడ అఖిలభారత మహాసభలు జరిగినప్పుడు గాంధీజీ ఆదేశానుసారం త్రివర్ణపతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య తెలుగుజాతికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఖాదరబాషా, టైపిస్ట్ రఘునాధరెడ్డి, లక్ష్మి , విద్య, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి రత్నాలు పింగళి, బళ్లారి



**బుచ్చి ఆగష్టు 2 ప్రభాతవార్త** తెలుగుజాతి గర్వంచదగ్గ రత్నాలు పింగళి వెంకయ్య, బళ్లారి రాఘవయ్య అని ఎంపిడిఒ నరసింహరావు కొనియాడారు. ఎంపిడిఒ కార్యాలయంలో అజాదికా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద్బంగా ఎంపిడిఒ మాట్లాడుతు స్వతంత్ర సమరయోదులుగా, జాతీయ జెండా రూపకర్తగా పింగళి వెంకయ్య ప్రజల హృదయాలలో నిలిచిపోయారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ నాటకరంగాన్ని ఖండాంతరాలకు వ్యాపింపజేసి ఎనలేని కీర్తి ప్రతిష్టులు తెచ్చిన మహోన్నత వ్యక్తిబళ్లారి రాఘవ అని ఆమె కొనియాడారు. నేటి తరం అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, ఎంఇఒ దిలీప్‌కుమార్, జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండి కోట సుధీర్‌కుమార్, బ్రహ్మారెడ్డి, ఇఒపిఆర్‌డి పెంచలశ్యామ్, అలాగే రామచంద్రాపురం ప్రాధమికోన్నత పాఠశాల, బెజవాడబుజ్జమ్మ బాలికోన్నత పాఠశాల శ్రీచైతన్య పాఠశాల, విశ్వభారతీ పాఠశాల, విద్యార్దులు అల్లూరి సీతారామరాజు పింగళి వెంకయ్య, నెహ్రు, ఝాన్సీ లక్ష్మీభాయి, వేషదారణలో అందరిని అలరించారు. పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

## పింగళి వెంకయ్యకి ఘన నివాళి



**వరికుంటపాడు, ఆగస్టు2, ప్రభాతవార్తః** ఆంధ్రులు గర్వించదగ్గ మహనీయుడు జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా మండలంలో ఘన నివాళులర్పించారు. స్తానిక ఎం.పి.డి.ఒ కార్యాలయంలో సీనియర్, జూనియర్ సహాయకులు శీతారామాంజనేయులు, రామకృష్ణారెడ్డి పింగళి. వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వరికుంటపాడు గ్రామ సచివాలయంలో సర్పంచ్ కొండిపోగు దిలీప్‌కుమార్, వి.ఆర్.ఒ శేషారెడ్డిలు పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈసంద్భంగాసర్పంచ్ కొండిపోగు దిలీప్‌కుమార్ మాట్టాడుతూ స్వాతంత్ర్య సమరయో ధుడు, వయవసాయ పరిశోధకులు జియాలజిస్ట్ అయిన ఆంధ్రజాతి ముద్దుబిడ్డ పింగళి జాతీయపతాకాన్ని భరతజాతి గుండెల్లో స్తిరస్తాయిగా నిలిచారన్నారు. అలాగే ఆజాద్‌కా అమృత్ మహోత్సవంను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వి.ఎ.ఎ చంద్రశేఖర్, వెల్ఫేర్ అసిస్టెంట్‌షంషీద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుదీర్‌బాబు, టి.ఎ మునెయ్య, ఎం.పి.డి.ఒ కార్యాలయ సిబ్బంది ప్రసాద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు



**శీతారాంపురం, ఆగస్టు2, ప్రభాతవార్తః** జాతీయ పతాక రూపకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి.వెంకయ్య జయంతి వేడుకలను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఆజాద్‌కా అమృత్ మహోత్సవంలో భాగంగా మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, ఎం.పి.డి.ఒ కార్యాలయ సిబ్బంది పింగళి.వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. పింగళి దేశానికి సేసిన సేవలు గురించి కొనియాడారు. ఈకార్యక్రమంలో ఇ.ఒ.పిఆర్.డి భార్గవి, సీనియర్ అసిస్టెంట్ ఖలీల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశభక్తి చాటుతున్న ఉపాద్యాయుడు

**కొండాపురం, ఆగస్టు2, ప్రభాతవార్తః** భారతదేశ స్వాతంత్ర్య అమృతోత్స వాలు జరుపుకుంటున్న వేళ కొండాపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఉపాద్యాయుడు చల్లా. చంద్రశేఖరరెడ్డి తనదేశ భక్తిని వినూత్నంగా చాటు తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. ప్రధాని పలుపు మేరకు ఆజా ద్కా అమృత్ మహోత్సవ కార్యక్రమం గూర్చి గత ఏడాది కాలంగా మం డలంలోని రేణమాల, ఆదిమూర్తి పురం, చింతలదేవి ,వెలిగండ్ల, కొండాపు రం, కొమ్మి, కొత్తపేట గ్రామాలలో విస్తృతంగా ప్రచారంనిర్వహించా రు. స్వా తంత్ర్యం కోసం అమరులైన నాయకుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్దులకు ఆజాద్‌కా అమృత్ మహోత్సవ కార్యక్రమం గూర్చి అవగాహన కల్పిస్తు న్నారు. స్వాతంత్ర్య నేపద్యం కలిగిన చారిత్రక ప్రదేశాలను సందర్శించారు. జాతాయ పతాక రూపశిల్పి పింగళి.వెంకయ్య 1921లో పతాకాన్ని మహాత్మాగాంధీకి అందజేసిన చారిత్రక కట్టడమైన విజయవాడలోని విక్టోరియా మెమోరియల్ హాలును సందర్శించారు. హర్ ఘర్ తిరంగా వెబ్‌సైట్‌లో పిన్ఎ ఫ్లాగ్‌లో వర్చువల్‌గా తన పేరును నమోదుచేసుకొని కేంద్ర సాంస్కృతికి మంత్రిత్వశాఖ వారి ప్రశంశా పత్రం అందుకో వడం జరిగిందన్నారు. విద్యార్దులలో దేశభక్తిని జాతాయపతాకం పట్ల అవగాహన కల్పిస్తూ పలువురు ఉపా ద్యాయులకు ఆదర్శంగా నిలవడం జరిగిందన్నారు.

## అంతర్జాతీయ రేటింగ్ సాధించిన జాహ్నవి



**విడవలూరు ఆగష్టు 2 ప్రభాతవార్త** నెల్లూరులో జులైలో జరిగిన మస్తానయ్య ఫిడేరాపిడ్ రేటింగ్ చదరంగం పోటీలలోఅంతర్జాతీయ రేటింగ్ క్రీడాకారులతో తలపడి వారితో విజయాలు నముదు చేసుకొని విడవలూరు మండలం అలగాని పాడు గ్రామానికి చెందిన సమాధి జాహ్నవి విజయం సాధించారు. అంత ర్జాతీయ పిడే రాపిడ్ రేటింగ్ 1066 పాయింట్లు సాధించి అంతర్జాతీయ రేటింగ్ క్రీడాకారిణిగా హోదా పొందినది అందుకు జాహ్నవిని కోచ్ వేముల ప్రదీప్‌లను నెల్లూరు చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఆంద్రచెస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పి మస్తాన్‌బాబులు ప్రత్యేకంగా అభినందించారు. జాహ్నవి ప్రస్తుతం నవోదయ స్కూల్‌లో పదోవతరగి చదువుతుంది. క్రీడలలో రేటింగ్ రావడంతో స్కూల్ ప్రిన్సిఫల్ శ్రీనివాసరావు, పిడి సత్యదేవి ఆచిన్నారని అభినందించారు.

## పింగళి వెంకయ్య చిత్రపటానికి కమిషనర్ నివాళులు



**కావలి, ఆగస్టు 2 ప్రభాతవార్త** జాతీయ పతాక రూపశిల్పి, స్వాతంత్ర సమరయోధుడు పింగళి వెంకయ్య 146వ జయంతి వేడుకల్ని కావలి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆజాదికా అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పింగళి వెంకయ్య చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. పింగళి గొప్పతనాన్ని, సేవా కార్యక్రమాల్ని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.